ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 208 గురువారం 21 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు షాక్.. మరో రెండు సీట్లు తగ్గింపు..?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 20:** వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు పావులు కదుపుతున్నారు. దీనిలో భాగంగానే జనసేన , బీజేపీలతో పొత్తు పెట్టుకున్న ఆయన.. వైసీపీ ఓటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.పొత్తులో భాగంగా కీలక స్థానాలను వదులుకోవడానికి సైతం చంద్రబాబు సిద్ధపడ్డారు. రాబోవు ఎన్నికలు చంద్రబాబుకు చాలా కీలకం కావడంతో ఏ చిన్న అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదు. పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన వెంటనే.. నియోజకవర్గ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.పిఠాపురం టీడీపీ నేత వర్మ వర్గీయులు పవన్ కల్యాణ్ పోటీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకనొక సమయంలో పార్టీ అధినేత చంద్రబాబు ఇంటి ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన చంద్రబాబు వర్మను పిలిపించి ఆయనతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ గెలుపుకు సహకరించాలని..కూటమి అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో వర్మ వెనక్కి తగ్గారు.ఇదిలా ఉంటే పొత్తులో భాగంగా బీజేపీ, జనసేనలకు కేటాయించిన స్థానాలపై టీడీపీ నేతల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. బీజేపీకు 10 స్థానాలు, జనసేన 21 స్థానాలకు కేటాయించారు. అయితే టీడీపీ బలంగా ఉన్న చోట్ల కూడా జనసేన అభ్యర్థులు టికెట్ కోసం పట్టుపట్టడంపై టీడీపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ పక్కా గెలిచే స్థానాలను బీజేపీ , జనసేనకు కేటాయించడం వల్ల వైసీపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని టీడీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని పార్టీ అధినేత దృష్టికి తీసుకువెళ్లగా..దీనిపై ఆలోచించి నిర్ణయం తీసుకుందామని నాయకులకు చంద్రబాబు సర్దిచెప్పారట.తాజాగా దీనిపై బీజేపీ నేతలతో చంద్రబాబు చర్చించినట్టు సమాచారం అందుతోంది. బీజేపీ, జనసేనలకు చెరో లోక్‌సభ స్థానాన్ని అదనంగా కేటాయించి.. మరో నాలుగు నుంచి ఐదు అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ పోటీ చేయలనే ప్రతిపాదనను చంద్రబాబు బీజేపీ నేతల ముందు వచ్చినట్టు తెలుస్తోంది. బీజేపీకి అసెంబ్లీ స్థానాల కంటే పార్లమెంట్ స్థానాలు కీలకం కావడంతో.. చంద్రబాబు చేసిన ప్రతిపాదనపై ఆలోచించే అవకాశం ఉంది.ఇక బీజేపీ తమ అసెంబ్లీ స్థానాలను తగ్గించుకుంటే పవన్ కల్యాణ్ సైతం రెండు స్థానాలను తగ్గించుకోవడం ఖాయమని టీడీపీ నేతలు చెబుతున్నారు. దీనికి బదులు జనసేనకు మరో పార్లమెంట్ సీటును అదనంగా కేటాయిస్తారు కాబట్టి..ఆ పార్టీలో దీనివల్ల ఎటువంటి సమస్య తలెత్తే అవకాశం లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఏపీ బీజేపీ నేతలకు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ఎవర్ని ఎక్కడ నుంచి బరిలోకి దింపాలని రాష్ట్ర బీజేపీ నేతలతో అగ్ర నాయకత్వం చర్చించే అవకాశం ఉంది. బీజేపీ నేతలు ఢిల్లీ టూర్ తరువాత దీనిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# జనసేనలోకి వంగవీటి రాధా.?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 20:** ఏపీలో రాజకీయాలు హీట్ ఎక్కుతున్నాయి. అన్ని పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. ఈ తరుణంలో నేతలు భవిష్యత్తును వెతుక్కుంటూ పార్టీల్లో చేరుతున్నారు.తాజాగా వంగవీటి రాధాకృష్ణ జనసేన లో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. జనసేనకు పొత్తులో భాగంగా 21 స్థానాలను కేటాయించిన సంగతి తెలిసిందే. అందులో కృష్ణాజిల్లా అవనిగడ్డ ఉంది. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రాధా భావిస్తున్నట్లు సమాచారం. జనసేన తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మధ్యవర్తిత్వంతో రాధా జనసేనలో చేరనున్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికల్లో విశాఖ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ తరఫున రాధా టికెట్ ఆశించారు. కానీ జగన్ టికెట్ ఇవ్వలేదు. మల్లాది విష్ణుకు కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాధా టిడిపిలో చేరారు. అప్పటికే తెలుగుదేశం పార్టీలో అభ్యర్థులు ఖరారు అయ్యారు. దీంతో ఆయన టిడిపి తరఫున ప్రచారానికి పరిమితం అయ్యారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. దీంతో రాధా సైలెంట్ అయ్యారు. యాక్టివ్ రాజకీయాలకు దూరమయ్యారు. ఈ ఎన్నికల్లో సైతం తెలుగుదేశం పార్టీ ఆయనకు టికెట్ కేటాయించలేదు. ఆయన ఆశిస్తున్న విజయవాడలోని నగర నియోజకవర్గాల్లో దాదాపు అభ్యర్థులు ఖరారు అయ్యారు. అటు వైసీపీ సైతం అభ్యర్థులను ప్రకటించింది. ఈ తరుణంలో రాధా చుట్టూ రకరకాల ప్రచారం జరిగింది. వైసీపీలోకి వెళతారని ఒకసారి.. జనసేనలో చేరతారని మరోసారి పెద్ద ఎత్తున టాక్ నడిచింది. కానీ ఆయన ఏ పార్టీలో చేరలేదు. అయితే ఇప్పుడు వల్లభనేని బాలశౌరి రిక్వెస్ట్ చేయడంతో జనసేన లో చేరతారని తెలుస్తోంది.2004లో రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి తొలిసారిగా రాధాకృష్ణ పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైసీపీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో టికెట్ దక్కకపోవడంతో టీడీపీలోకి వెళ్లారు. అప్పటినుంచి టిడిపిలో కొనసాగుతున్నా యాక్టివ్ గా లేరు. ఈ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తారని టాక్ నడిచింది. కానీ హై కమాండ్ గద్దె రామ్మోహన్ రావు పేరును ప్రకటించింది. దీంతో రాధాకృష్ణను వైసీపీలోకి తీసుకెళ్లి మచిలీపట్నం ఎంపీ టిక్కెట్ కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ అక్కడ కూడా వైసీపీ అభ్యర్థుల ప్రకటన పూర్తయింది. ఈ తరుణంలో తాజాగా మరో వార్త బయటకు వచ్చింది. రాధా జనసేనలో చేరి అవనిగడ్డ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. మచిలీపట్నం సిట్టింగ్ ఎంపీ వల్లభనేని బాలశౌరి జనసేనలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన రాధాను జనసేనలోకి తీసుకెళ్లి అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ కేటాయించేలా జనసేన నాయకత్వం పై ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# కడప నేతలతో నేడు షర్మిల భేటీ

**- కడప నుంచి పోటీచేస్తారన్న వాదనకు బలం**



**ఆంధ్ర ప్రగతి/విజయవాడ,మార్చి20:** ఎపి కాంగ్రెస్‌లో మళ్లీ ఊపు వచ్చింది. వైఎస్.షర్మిల పీసీసీ చీఫ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆమె రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ వచ్చారు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఆమె విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావించినట్లు తెలిసింది. దీనిలో భాగంగా విశాఖలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. 2014 ఎన్నికల్లో షర్మిల తల్లి వైఎస్.విజయమ్మ విశాఖ నుంచి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. గత అనుభవాల దృష్ట్యా షర్మిల విశాఖ కంటే సొంత జిల్లా కడప నుంచి పోటీచేయాలని పార్టీ సీనియర్లు కోరినట్లు తెలిస్తోంది. అధిష్టానం సైతం కడప నుంచి పోటీ చేయాలని కోరడంతో ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయం దగ్గరపడుతుంటంతో.. తన నిర్ణయాన్ని పార్టీ శ్రేణులతో చెప్పేందుకు విజయవాడలో కీలక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కడపకు చెందిన పార్టీ నేతలతో షర్మిల సమావేశమవుతుండటంతో ఆమె కడప నుంచి పోటీ చేయవచ్చునే అంచనాలకు బలం చేకూరిన్లైంది. షర్మిల కనుక కడప నుంచి బరిలోకి దిగితే అక్కడి లోక్‌సభ సీటులో పోరు ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. షర్మిల రేపటి సమావేశంలో ఎలాంటి ప్రకటన చేస్తారనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైఎస్.షర్మిల ఎక్కడి నుంచి పోటీచేయబోతున్నారనే అంశంపై కొద్దిరోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఆమె కడప నుంచి ఎంపీగా పోటీ చేస్తారని కొందరు.. విశాఖ నుంచి చేస్తారని మరికొందరూ చెబుతూ వచ్చారు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో షర్మిల పోటీపై అధిష్టానం ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. షర్మిల సొంత జిల్లా కడప నుంచి పోటీచేస్తే కొంత ప్రభావం చూపించే అవకాశం ఉందనే ఆలోచనతో ఏఐసీసీ కడప నుంచి పోటీచేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రేపు విజయవాడ ఆంధ్ర రత్న భవన్‌లో ఆమె కడప జిల్లాకు చెందిన కాంగ్రె స్ సీనియర్లు, ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో సమావేశం కానున్నారు. ఈ సమా వేశం లో కడప నుంచి షర్మిల పోటీపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పిఠాపురంలో జనసేనకు షాక్.. వైసీపీలో చేరిన జనసేన ఇన్చార్జ్..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 20:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం స్థానం నుండి పోటీ చెయ్యబోతుండడం తో రాష్ట్ర రాజకీయాలు మొత్తం ఇప్పుడు పిఠాపురం చుట్టూనే తిరుగుతున్నాయి. పవన్ కళ్యాణ్ ని ఓడించేందుకు అధికార పార్టీ వైసీపీ అన్నీ విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని స్వయంగా పవన్ కళ్యాణే నిన్న జరిగిన ఒక సమావేశం లో చెప్పుకొని రావడం విశేషం. దీనికి ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి వంగా గీత కూడా చాలా దీటుగా సమాధానం ఇచ్చారు. ఇదంతా పక్కన పెడితే గత ఎన్నికలలో జనసేన పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయిన మాకినీడు శేషు కుమారి నేడు జనసేన పార్టీ కి రాజీనామా చేసి వైసీపీ లో చేరింది. ఈ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. పార్టీ కోసం కష్టపడినా తనని ఇంచార్జి పదవి నుండి తప్పించి ఉదయ్ కుమార్ కి ఇవ్వడం పై ఆమె తప్పు బట్టింది. అంతే కాకుండా పిఠాపురం లో పవన్ కళ్యాణ్ ని ఓడించేందుకు, వంగ గీత ని గెలిపేంచేందుకు సాధ్యమైనంత తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె చెప్పుకొచ్చింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 21 మార్చి 2024

# టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం

**- గోస్పాడు మండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు రాచమడుగు సుందర్, చందు, గురు**







**ఆంధ్ర ప్రగతి/గోస్పాడు మార్చి 20:** టీడీపీ – బీజేపీ – జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నంద్యాల నియోజకవర్గ టీడీపీ – బీజేపీ – జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకులు రాచమడుగు సుందర్ ,చందు ,గురు, నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని టీడీపి నాయకులు ఏర్పాటుచేసిన సంయుక్త ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కూటమి మీటింగ్ ఏర్పాటుచేసి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉండగా జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం వారు అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్యత్తును అందంగా తీర్చు దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిరదన్నారు. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్న సంకల్పాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు.జనసేన నాయకులు రాచమడుగు సుందర్ ,చందు ,గురు,మాట్లాడుతూ అభివృద్ధికి... సుందరీకరణకు తేడా తెలియకుండా, ఎలాంటి ప్రణాళికలు లేకుండా ఎమ్మెల్యే శిల్ప రవి చేసిన అనాలోచిత పనులు కారణంగా ప్రజలు నష్టపోవడంతో పాటు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే గోస్పాడు మండలం అభివృద్ధి చేయడం, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ – బీజేపీ – జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో , టీడీపీ సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి , సీనియర్ న్యాయవాది, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరెడ్డి, గోస్పాడు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనసేన నాయకులు రాచమడుగు సుందర్ ,చందు ,గురు...సాయి ప్రదీప్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, రవి, సంజీవ రాయుడు, చిన్న , రమేష్ ,అధిక సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే దఫా ఎన్నికలు

**- సెటిలర్లంతా సొంతూళ్లలో ఓట్లేస్తారా**

**- లెక్కలు వేసుకుంటున్న టిడిపి, వైసిపిలు**





**ఆంధ్ర ప్రగతి/విజయవాడ,మార్చి 20:** తెలంగాణలో ఉన్న ఓటర్లు ఆంధ్రాకు వెళ్లి ఓటేయకుండా చూడాలన్న బెంగ లేకుండా పోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకేదఫా ఎన్నికలు జరగనుండడంతో ఇటువారు అటు..అటువారు ఇటు వచ్చి ఓటేసే చాన్స్ లేకుండా పోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒకే రోజు పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్ జరిగితే లాభం ఎవరికి, నష్టం ఎవరికి అన్న చర్చ రాజకీయ వర్గాలలో జోరుగా జరుగు తోంది. ఈ రెండు రాష్ట్రాలకు నాలుగవ విడతలో మే 13న పోలింగ్ జరుగుతుంది. ఏపీలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ, ఏపీలకు ఒకేసారి పోలింగ్ జరుగుతుండడంతో ఆంధ్రా సెటిలర్లు తమకు రాజకీయ ప్రయోజనాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడకే వెళతారా?. ముఖ్యంగా ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండడంతో ఆంధ్రాకు చెందిన కమ్మ, కాపు సెటిలర్లు ఎక్కుడా టీడీపీ– జనసేన–బీజేపీ కూటమి గెలుపు కోసం అక్కడకు వెళ్లి ఓట్లు వేస్తారని, వారికి చంద్రబాబు సీఎం కావడం మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని చెబుతున్నారు. రాలయసీమ ప్రాంతానికి చెందిన రెడ్లు జగన్ కోసం అక్కడకు వెళ్ల ఓట్లు వేస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఈ రెండురాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్‌పై చర్చ జరుగుతోంది. గతంలో తెలంగాణ, ఏపీలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగేది. తెలంగాణ మొత్తం ఒక విడతలో, ఏపీ మొత్తం మరో విడతలో పోలింగ్ జరిగేది. దీంతో ఏపీ నుంచి హైదరాబాద్ చుట్టు పక్కల సెటిల్ అయిన వాళ్లు తెలంగాణ, ఏపీ రెండు చోట్ల ఓటు వేసేవారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా ఓటర్ ఐడీ కార్డుకు ఆధార్ అనుసంధానం చేస్తే డూప్లికేషన్ లేకుండా పోయేది.. కానీ ఆధార్ అనుసంధానం లేక పోవడంతో రెండు, మూడు చోట్ల ఓటరుగా నమోదు చేసుకున్న వాళ్లను ఎన్నికల కమిషన్ గుర్తించలేక పోతున్నది. దీంతో అనేక మంది తాము పని చేసే చోట, తమ సొంత గ్రామం వద్ద ఇలా రెండు చోట్ల ఓటర్‌గా నమోదు చేసుకుంటున్నారు. ఇలా ఓ టరుగా నమోదు చేసుకున్న చాలా మంది సెటిలర్లు రెండు విడతలుగా పోలింగ్ జరగడంతో రెండు చోట్ల ఓట్లు వేసేవారన్న సందేహాలు ఉన్నాయి. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి నగరంతోపాటు శివారు నియోజక వర్గాలలో భారీ సంఖ్యలో సెటిల్ అయ్యారు. ఇలా జీహెచ్ ఎంసీ పరిధిలోని 25 అసెంబ్లీ నియోజక వర్గాలలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో వీరి పట్టు ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఆంధ్రా ప్రాంతం నుంచి వచ్చి సెటిల్ అయిన వాళ్లు చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గాలలో ప్రభావితం చూపే అవకాశం ఉందని రాజకీయవర్గాలు తరచూ ఆందోళన వ్యక్తం చేస్తూంటాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణంగా సెటిలర్లు ఓటు వేయక పోవడమేనన్న చర్చ రాజకీయ వర్గాలో జరుగుతోంది. హైదరాబాద్‌లో సెటిల్ అయిన వాళ్లలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు ఓటు వేయడానికి సొంత ఊర్లకు వెళ్లారని, ఆంధ్రా సెటిలర్లు ఇక్కడే ఓటు వేశారని, అందుకే సెటిలర్లు ఎక్కువగా బీఆరెస్‌కు ఓట్లు వేయడంతో కాంగ్రెస్ ఓడిందన్న అభిప్రాయం ఆ పార్టీ వర్గాలలో వ్యక్తమవుతోంది. ఇటీవల ఏపీలో ఓటర్ల జాబితా అంశం వివాదాస్పదం అయింది. డబుల్ ఓటర్లు ఉన్నారని వైసీపీ, ఫేక్ ఓటర్లు ఉన్నారని టీడీపీ ఆందోళనలు చేశాయి. ఈ అంశంపై న్యాయస్థానాల వరకూ వెళ్లి పోరాడారు. గతంలో తిరుపతి, బద్వేలు, ఆత్మకూరు ఉపఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున ఫేక్ ఓటర్లను తీసుకు వచ్చి ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. ఫేక్ ఓటర్ల అంశంపై ఓ ఐఏఎస్ పైనా వేటు పడింది. పలువురు అధికారులపైనా వేటు పడింది. ఈ వివాదం ఇంకా కొనసాగుతోంది. అదే సమయంలో వైసీపీ హైదరాబాద్ లో ఉన్న డబుల్ ఓటర్ల గురించి ఫిర్యాదు చేశారు. అయితే దొంగ ఓటర్ల బస్సులు ఎక్కువగా వచ్చింది తమిళనాడు వైపు నుంచేనని గుర్తించారు. ఇప్పుడు కూడా తమిళనాడు..ఏపీలో ఒకేసారి ఎన్నికలు జరగడం లేదు. అందువల్ల తమిళనాడు నుంచి ఓట్లేయడానికి దొంగ ఓటర్లు వచ్చే వీలుంది. దీనిని ఇసి ఎలా అరికడుతుందో చూడాలి.

# అకాల కష్టం..

**- మొక్కజొన్న, మిర్చి రైతులకు తీవ్ర నష్టం**

**- పోలవరంలో మసీదుపై కూలిన కొబ్బరి చెట్టు**

**- చొదిమెళ్ళలో పిడుగు పడి రైతు మృతి**

**ఆంధ్ర ప్రగతి/ఏలూరు సిటీ/లింగపాలెం/బుట్టాయగూడెం/ పోలవరం/ చాట్రాయి/ జీలుగుమిల్లి/ పెదవేగి/ చింతలపూడి, మార్చి 20 :** జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం అకాల వర్షం కురిసింది. ఉదయం నుంచి కొంత చల్లగా ఉన్న వాతావరణంలో మధ్యాహ్నం నుంచి మార్పులొచ్చి అకాల వర్షం కురిసింది. గురువారం కూడా జిల్లాలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం రబీ సీజన్ కొనసాగుతుం డడం, మరో పక్క మామిడితోటలు కాపునకు సిద్ధంగా ఉండడంతో ఈ వర్షాలు రైతులను భయపెడుతున్నాయి. ఇక నిన్న మొన్నటి వరకు అధిక ఉష్ణోగ్రతలతో తల్లడిల్లిన ప్రజలకు ఈ అకాల వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయి. బుధవారం రాత్రి నుంచి జిల్లాలోని చాలా ప్రాంతా ల్లో చలి గాలులు వీస్తున్నాయి.లింగపాలెం మండలంలో పొలాల్లో ఎండబెట్టిన మొక్కజొన్న, కల్లాల్లో ఎండ బెట్టిన ఎండుమిర్చి తడిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షం కురవడంతో మిర్చి తడిచి తాలుకాయ ఎక్కువగా వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మిచౌంగ్ తుఫాన్ ధాటికి ఇప్పటికే మిర్చి పాడైపోయిందని, కొద్దిమాత్రంగా పండిన పంట అకాల వర్షానికి తడిచిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మాజీ గూడెంలో చింతలపూడి ప్రధాన రహదారి గోతులు వర్షపు నీరు చేరడంతో చెరువులను తలపించాయి. సరైన డ్రెయినేజీ లేకపోవడంతో రోడ్లపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. బుట్టాయగూడెం మండలంలో ఉరుములతో కూడిన చిరుజల్లులు కురిశాయి. పోలవరం మండలంలో ఈదురు గాలులు, మెరు పులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు వంద ఎకరాల మొక్కజొన్న చేలు నేలకొరిగాయి. ఎల్ఎన్‌డీపేట, చేగొండపల్లి, జిల్లెళ్లగూడెం, వింజరం, ప్రగడపల్లి, ఇటుకలకోట, పోలవరం, పట్టిసీమ, గెడ్డపల్లి, కొత్తపట్టిసీమ, గూటాల పంచాయతీల పరిధిలో ఓ మోస్తరు వర్షం కురిసింది. కన్నాపురం, కొవ్వూరు రోడ్డు మార్గాల్లో పలుచోట్ల చెట్లు పొదలు ఈదురుగాలులకు రోడ్డుపై పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. వర్షానికి కల్లాలపై ఉన్న మొక్కజొన్న పంటలను రైతులు ఒబ్బిడి చేసుకునే పనిలో పడ్డారు. ఈదురుగాలులకు విధ్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజానీకం ఇబ్బందులకు గురయ్యారు. పోలవరంలో బెస్తా వీధి, మెయిన్ రోడ్డులో రోడ్లపై వర్షం నీరు నిలిచి జనం ఇబ్బందులకు గురయ్యారు. పోలవరంలో అహెలె సున్నత్ జమాతె మసీదు వద్ద కొబ్బరి చెట్టు విరిగి విద్యుత్ వైర్లపై నుంచి మసీదుపై పడింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సర ఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రస్తుతం రంజాన్ ఉపవాస ప్రార్ధనలు కావడంతో ఇఫ్తార్ విందు కోసం కొబ్బరి చెట్టు కూలిన ప్రాంతంలోనే వంటకం తయారు చేయాల్సి ఉంది. ఆ సమయంలో వండే వారు అక్కడ లేక పోవడంతో పెనుప్రమాదం తప్పిందని రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలు తెలిపారు. చాట్రాయి మండలంలో అకాల వర్షంతో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కసారిగా పెద్ద వర్షం రావడంతో రైతులు కల్లాల మీద ఉన్న మెక్కజొన్న పంట ను తడవకుండా జాగ్రత్తలు తీసుకోలేకపోవడంతో పంట తడిసి ముద్దయింది. రబీలో సుమారు 10 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగింది. ప్రస్తుతం 50 శాతం పంట కల్లాలపై ఉంది. వర్షం వల్ల ట్రాక్టర్లు రెండు రోజుల వరకు తోటల్లోకి వెళ్లడానికి అవకాశం లేదని ఈలోగా మొక్కజొన్న కండెలు పాడైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జీలుగుమిల్లి మండలం దర్భగూడెం, రాచన్నగూడెం, లక్ష్మీపురం, ములగలంపల్లి తదితర గ్రామాల్లో చెదురు మదురు వర్షం పడింది. పొగాకు బ్యారన్‌ల వద్ద పొగాకు, మిర్చి కల్లాల్లో పంట తడవకుండా రైతులు బరకాలు కప్పారు. పెదవేగి మండంలంలో పిడుగులతో కూడిన వర్షం ఒక్కసారిగా రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. మొక్కజొన్న పంట విరుపు సమయంలో పడిన వర్షంతో మొక్కజొన్న కొంతమేర నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంటుందని రైతులు వాపోతున్నారు. గార్లమడుగు, వెంకటకృష్ణాపురంల్లో ఉరుములు, పిడుగులతో పాటు వడగళ్ళు పడడంతో బొప్పాయి పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొంటున్నారు. గోపన్నపాలెం– బాదరాల రోడ్డులో దిబ్బగూడెం దగ్గర రహదారిపై నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బం దులు పడ్డారు. చింతలపూడి పరిసర గ్రామాల్లో ఉరుములతో కూడిన అకాల వర్షం పడింది. సుమారు గంటకు పైగా కురిసిన వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. ఏలూరు – చింతలపూడి రోడ్డులో పలుచోట్ల గుంతల్లో నీరుచేరి చెరువుల్లా మారాయి.



# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న డిసిఎం

**- తృటిలో తప్పిన ప్రమాదం**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,మార్చి20:** శ్రీశైలం ఘాట్ రోడ్డులో పెను ప్రమాదం తప్పింది. శ్రీశైలం ఘాట్ రోడ్డులోని ముఖద్వారం సమీపంలో ఓ డీసీఎం వాహనం అదుపుతప్పి విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో డీసీఎంలో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. శ్రీశైలం వస్తూ ఘాట్ రోడ్డులో ఘటన చోటు చేసుకుంది. డీసీఎం వాహనంలోని వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో యాత్రికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రకాశం జిల్లా కొనకనమిట్ల గ్రామం నుంచి డీసీఎం వాహనంలో శ్రీశైలం వస్తూ వాహనానికి బ్రేక్ ÷ల్ కావడంతో విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ వాహనంలో ఇరుక్కు పోయాడు. వెంటనే అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని డ్రైవర్‌ను వాహనంలో నుంచి బయటకు తీశారు. ఘటన స్థలానికి చేరుకున్న శ్రీశైలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:** నంద్యాల పట్టణంలో వెలిసిన శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానం నందు బుధవారం అనగా20-3-2024. వ తేదీన హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది ఈ లెక్కింపు కార్యక్రమం నందుహుండీ ఆదాయం.. 553906/-( ఐదు లక్షల 53 వేల 906 రూపాయలు ) వచ్చినది ఈ ఆదాయము. 12 నెలలకు వచ్చినది. గత సంవత్సరము కంటే. ఈ సంవత్సరందేవస్థానం యొక్క ఆదాయము13434/-( 13 వేల 4 వందల 34 రూపాయలు ) ఆదాయం అధికంగా వచ్చినది. ఈ దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమమునకు దేవాదాయశాఖ తనిఖీ అధికారి శ్రీ ఎస్ శశి



కుమార్ గారు. దేవస్థానం చైర్మన్ శ్రీ చెన్న వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు శ్రీమతి నల్లబోతుల విజయలక్ష్మి. శ్రీమతిచిన్న మాతంగి జిమ్మీస్వరి. ఎర్రగుంట లక్ష్మీదేవి ఎం జయసుబ్బడు, దేవస్థానం ప్రధాన అర్చకులు జీవి సుబ్బయ్య. బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యులు మహిళా మండలి సభ్యులు. పట్టణ పెద్దలు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగినది. ఈ హుండీ లెక్కిం పు కార్యక్రమంలో భక్తులందరికీ దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి. టి రామాంజనేయ శర్మ. ధన్యవాదాలు తెలియజేశారు.

# అందాల నటుడు శోభన్ బాబు 16వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్న శోభన్ బాబు సేవా సమితి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చ్ 20:** ఆంధ్రుల అందాల నటుడు నటభూషణ (మహిళా కధనాయకుడు )శోభన్ బాబు 16వ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని శోభన్ బాబు సేవా సమితి కార్యాలయం నందు అయన చిత్ర పటానికి ప్రసిడెంట్ అన్నయ్య, సెక్రటరీ దాసరి చింతలయ్య పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమమునకు వార్డు ఇంచార్జి చెరకు జయప్రకాశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ చింతల మోహన్ రావు ముఖ్య అతిధులు గా హాజరు అయ్యారు. శోభనబాబు వర్ధంతి పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థం సుమారు 15మంది మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా శోభన్ బాబు సేవా సమితి సెక్రటరీ చింతలయ్య మాట్లాడుతూ.. ఆనాటి మరిచిపోలేని చిత్రాలు భక్తి, శబరివీర, అభి మన్యు, మొదలు సోగ్గాడు, దేవత, మండే గుండెలు, ఇల్లాలు ఇవండీ ఆవిడా వచ్చింది, హలో గురు ,మల్లె పువ్వు, జోబు దొంగ ,సంపూర్ణ రామాయణం హిట్ చిత్రలను నటిచడం జరిగింది చిత్ర పరిశ్రమ లో 60సంవత్సరలకు రిటర్మెంట్ తీసుకొన్న నటుడు శోభన్ బాబు అయన 2008సంవత్స రం లో మరణం చెంది నేటికి 16సంవత్సరం లు అయినా అయన అభిమానులగా రెండు రాష్ట్ర లో అయన జయంతి వర్ధంతి లకు అన్న దానం ఆసుపత్రి లో రోగులకు పండ్లు అనేక సేవా కార్యక్రమంలు చేపడుతూ వారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ



సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ..శోభన్ బాబు గారి చిత్రాలు ఈ రాష్ట్రానికే కాదు దేశంలో కూడా చిరస్మరణీయమని కొనియాడారు శోభన్ బాబు సినీ ప్రముఖులకు వారి అభిమానులకు ఒక దిక్సూచిగా వ్యవహరించారు వారు నిత్యం చెప్పే మాట మీరు సంపాదించిన సంపాదనలో సగం భూమి కొనుగోలు చేయండి అని చెప్పేవారు ఆ విధంగా వారి అడుగుజాడల్లో నడిచిన ప్రతి ఒక్కరూ ఈరోజు బిలీనియన్స్ గా కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు జానకి రాం ,అల్లాబకాష్, లక్ష్మి య్య, ప్రసాద్, విజయ్, బాబు, దస్తగిరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:**నంద్యాల పట్టణం స్థానిక పద్మావతి నగర్ శృతి వనం కాలనీ నందు వీసి కాలనీకి చెందిన అహ్మద్ హుస్సేన్ (సూరి భాయ్) వారి ఆహ్వానం మేరకు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ తులసి రెడ్డి నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మంచినీళ్ల వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ... ప్రజలు స్వయం ఉపాధి పై ఆధారపడడం చాలా సంతోషంగా ఉందని ఎవరి కాళ్ళ మీద వాళ్లు నిలబడే విధంగా ఇలాంటి చిన్నచిన్న స్వయం ఉపాధి పనులను చేపట్టాలని తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న మధ్యతరగతి పరిశ్రమ లకు ప్రత్యేక రాయితీలు బ్యాంకు లోన్లు ఇప్పిస్తామని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకొని మంచి మార్గంలో నడవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జైనాబి , మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉసేని , దూదేకుల దస్తగిరి , మంజుల సుబ్బరాయుడు , వడ్డే జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 24వ వార్డులో శంఖారావం కిట్లను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:** నంద్యాల టౌన్ 24 వ వార్డు నందుబుధవారం శంఖారావం కిట్లను పంపిణీ చేయడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా 24 వ వార్డు సాయిరాం రాయల్ ఆధ్వర్యంలో వార్డు పర్యటనలో పాల్గొన్న నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాలలో రోజు రోజుకు సమస్యలు పెరుగుతున్నాయని కానీ ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదన్నారు. రోడ్లు , కాలువలు , డ్రైనేజీ , మంచినీటి సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటిని ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విస్మరించిందన్నారు . తెలుగుదేశం పార్టీలో అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాలలో నందనవనం గా తీర్చిదిద్దుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాయల్ , వేద సాయినాథ్ , వడ్డే జనార్ధన్ మరియు టిడిపి ప్రధాన నాయకులు పాల్గొన్నారు.



# బాపూజీ నగర్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం

**- నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎండి ఫారుక్**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్ మార్చి 20:** నంద్యాల మండలం బాపూజీ నగర్ గ్రామంలో శంఖారావం కిట్లను పంపిణీ చేయడం జరిగిందని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ తులసి రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ గ్రామాలను , పట్టణాలను అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని అభివృద్ధి అంటేనే వైసిపికి గిట్టదు అన్నారు . బాపూజీ నగర్ లో గత తెలుగుదేశం హయాంలో అభివృద్ధి చేసిన రోడ్లు , డ్రైనేజీ , వాటర్ ట్యాంక్ , వీధి దీపాలు తప్ప ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసింది ఏమీ లేదా అని తెలియజేశారు . కాబట్టి ప్రజలందరూ గమనించి తెలుగుదేశం పార్టీకి ఓటేసి సీఎంగా చంద్రబాబు నాయుడు ని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని గెలిపించుకుంటే బాపూజీ నగర్ కు కావలసిన అన్ని సౌకర్యాలను మేము ఏర్పాటు చేస్తామని అలాగే బాపూజీ నగర్ కు ప్రత్యేకంగా స్మశాన వాటిక మరియు ప్రత్యేక బూత్ కూడా ఏర్పాటు చేస్తామని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సేవాగుణం వల్ల ప్రజలందరి గుండెల్లో ...

**- సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ జిల్లా సర్వజన వైద్యశాల నందు ఫ్రెండ్స్ ఫర్ సేవా సొసైటీ వారు పేషంట్ల కొరకు సహాయ సహకారాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఈరోజు ముఖ్యఅతిథిగా తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సేవా అనేది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు కలిగి ఉండాలన్నారు. ఎందుకంటే ఎంతోమంది పేదవారు నిత్యము వైద్యం కోసం వేలమంది ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారు అలాంటి వారి కోసం భోజన వసతులు, మందులకు సహాయం చేయడం మన బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు. అందులో భాగంగానే తాతిరెడ్డి తులసి రెడ్డి ఫ్రెండ్స్ ఫర్ సేవ సొసైటీ వారికి 5 వేల రూపాయలు నగదు, ఒక బస్తా బియ్యము పేషెంట్లకు అందించడం జరిగింది. మానవసేవే మాధవసేవ అన్న నినాదాన్ని గుర్తించుకొని మానవునికి సేవ చేయడం ద్వారానే దేవుడికి సేవ చేసినంత పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవ సొసైటీ వారు తాతిరెడ్డి తులసి రెడ్డి ని శాలువాతో సత్కరించడం జరిగినది. అనంతరం ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారికి మేమెంటో సర్టిఫికెట్లు ఇప్పించారు. తదుపరి పేషెంట్లకు టిఫిన్ తులసి రెడ్డి వడ్డించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవ సొసైటీ యాజమాన్యం వారు మహిళలు టీటీఆర్ అసోసియేట్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజాసేవ కోసమే శిల్పా కుటుంబం... ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నాం

**- మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి**






**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:** శిల్పా కుటుంబం ప్రజాసేవ కోసం అంకితమై, ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నామని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డుకు టిడిపి కి చెందిన చాంద్ భాయ్ అతని అనుచరులు 50మంది సభ్యులతో కలిసి వైఎస్ఆర్సిపి నాయకులు గన్నీ కరీం, జాకీర్,అన్వర్, అన్సర్ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసీపీలో చేరడం జరిగింది. వీరందరికీ వైఎస్ఆర్సిపి కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... 12వ వార్డులో టిడిపిలో ముఖ్య కార్యకర్తగా కరుడుగట్టిన నాయకుడిగా పనిచేసిన చాంద్ భాయ్, అతని అనుచరులు నేడు టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి లోకి రావడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి అలాగే నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన వీరందరూ సభ్యులతో పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి వైసీపీ బలోపేతానికి సైనికుల్లా ఉంటూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. నంద్యాలలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల గురించి తెలుసుకోవాలని, ఒక్క సారి ఆలోచించాలని కోరారు. నంద్యాలకు మంచి చేసిన నాయకుడు ఎవరో తెలుసుకోవాలని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి కృషి చేయాలని అనేకమందికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటినుండి చేసిన అభివృద్ధి, సంక్షేమం అలాగే నంద్యాలలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పనితీరును తెలియజేయాలని కోరారు. అలాగే అందరి చేత ఓట్లను వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎవరికి భయపడవద్దని, దేనికి లొంగవద్దని, నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా పార్టీకి కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన వారు అబ్దుల్లా, కలందర్, అల్తాఫ్, ఆసిఫ్, ఇస్మాయిల్, సోహెల్ , ఇమ్రాన్, ముస్తఫా, బాబా, ఖాజా, షాకీర్, అహ్మద్ తదితరులు ఉన్నారు.

# టీడీపీ నుండి వైసీపీకి వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**- మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చ్ 20:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై టీడీపీని వీడి వైసీపీలోకి వస్తున్న ప్రతి కార్యకర్తకు, నాయకులకు, అభిమానులకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నంద్యాల మున్సిపాలిటీ పరిదిలోని 19వ వార్డుకు చెందిన కళాకారుల కుటుంబాలు స్థానిక వైఎస్సార్సీపీ నాయకుడు వార్డు ఇంచార్జి శ్రీరాములు ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంతో టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విజయానికి భలమైన కార్యకర్తల్లా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ....పొన్నాపురం, పొన్నాపురం కాలనీకి చెందిన కళాకారులు టీడీపీని వీడి వైసీపీలోకి రావడం అభినందనీయం అన్నారు. కళాకారులు మాటిస్తే మాటతప్పరని, వీరు ఒకే మాటమీద ఐకమత్యంగా ఉంటారన్నారన్నారు. పొన్నాపురంకు చెందిన రత్నమయ్య మాటను వేదవాక్కుగా కళాకారులు పాటించేవారని, అటువంటి వ్యక్తి నేడు మన మధ్యలేకపోవడం బాధగా ఉందన్నారు. అయితే వారి స్థానాన్ని భర్తీ చేస్తూ శ్రీరాములు పొన్నాపురం కాలనీ, గ్రామంలో అనేక సేవాకార్యక్రమాలను చేపడుతూ, అందరికి తన వంతు సాయం అందిస్తున్నాడని మంచి పేరును తీసుకువస్తున్నారని ప్రశంసించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరు ధైర్యంగా అడుగులు వేయాలని రాష్ట్రంలో మరియు నంద్యాలలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయడానికి అహర్నిషలు పాటుపడాలని కోరారు. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా జగనన్న, శిల్పారవి సైనికులుగా ముందుకు వెళ్లాలని, ఎవరికి భయపడవలసిన పనిలేదని, అన్నివిధాల మీకు శిల్పాకుటుంబం అండగా ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారు ఎడవలి శ్రీనివాస్, కొంపల్లి చిన్నరామయ్య, కొంపల్లి శ్రీకాంత్, శివరాం, బ్రహ్మం, సురేష్, సుబ్బారెడ్డి, సాయిబాబు, ప్రభాకర్, ప్రవీణ్, శివరాం, మాదవ్, ఉమాశంకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల వ్యయ లెక్కింపుపై అప్రమత్తంగా వుండండి

**- జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:** రానున్న సాధారణ మరియు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు చేసే వ్యయ లెక్కింపుపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా లెక్కింపు వేసేందుకు సహాయ వ్యయ లెక్కింపు అధికారులు, వీడియో సర్వే లైన్ టీమ్ లు, వీడియో వ్యూవింగ్ టీమ్ లు పూర్తిస్థాయి శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితిపై సహాయ లెక్కింపు, వీడియో సర్వే లైన్ టీం అధికారుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఎన్నికల వ్యయ నోడల్ అధికారి వెంకటసుబ్బయ్య, ఏఎస్పి కె.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తమ ఎన్నికల ప్రచారానికి ఎన్నికల సంఘం సూచించిన మేరకే ఖర్చు చేయాల్సి ఉంటుందని ఈ మేరకు ఖర్చు చేసే వ్యయాన్ని లెక్క కట్టి ఏరోజుకారోజు నివేదికలను ఇవ్వాలని సూచించారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, ఆహార పదార్థాల ఖర్చులతో సహా లెక్కించాలన్నారు. సివిజిల్ యాప్, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 10 లక్షలకు మించి లావాదేవాలు జరిగితే ఇన్కమ్ టాక్స్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నుండి వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్, పెయిడ్ న్యూస్ కు సంబంధించిన వాటిని కూడా లెక్క కట్టి అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు, వీడియో సర్వే లైన్ టీంలు చురుకుగా పనిచేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి దానికి రేట్ చార్జెస్ ఇస్తామని ఆమెకు అన్ని అంశాలపై లెక్క కట్టి పోటీ చేసే అభ్యర్థుల ఖాతాల్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ విజయం





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 20:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం పార్టీ సూపర్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని టిడిపి సీనియర్ నాయకులు ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోస్పాడు మండల కేంద్రంలో టిడిపి నాయకుల కార్యకర్తల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకుడు ఏవి సుబ్బారెడ్డి,మాజీ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ , జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ న్యాయవాది తులసిరెడ్డి, శ్రీనివాసరెడ్డి (జిన్ను శ్రీను) గోస్పాడు మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను మరియు బీసీ డిక్లరేషన్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని కోరారు.

# టిడిపిలో చిచ్చురేపుతున్న పొత్తులు

**- పలుచోట్ల టిక్కెట దక్కని వారి తిరుగుబాటు**

**- ఒంటరి పోటీకి సైతం సై అంటున్న పలువురు**

**- నేతలను బుజ్జగిస్తున్నా కొలిక్కిరాని పంచాయితీ**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి 20:** ఎపిలో పొత్తులు టిడిపిలో చిచ్చు రేపుతున్నాయి. తమ సీట్లను కోల్పోయిన ప్రాంతాల్లోని నేతలంతా అధిష్టానంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. టిడిపి,జనసేన, బిజెపిల పొత్తు కారణంగా పలుచోట్ల టిడిపి సీట్లు కోల్పోయింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో టిడిపి నేతలు తిరుగుబాటుకు సైతం వెనకాడడం లేదు. పొత్తుల్లో భాగంగా టీడీపీ144 సీట్లలో జనసేన 21 సీట్లలో బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అప్పటి వరకు అక్కడ ఇన్ఛార్జ్గా ఉన్న నేతలకు సీటుపోటు తప్పలేదు. మరికొందరికి ప్రజాబలం లేనట్టు సర్వేల్లో వచ్చిందని పార్టీ అధినాయకత్వం వేరే నేతకు సీటు ఇచ్చింది. సీటు తమకే వస్తుందని ఆశలు పెట్టుకున్న వారు ఇప్పుడు ఉగ్రరూపం చూపిస్తు న్నారు. మొన్నటి వరకు ఈ పరిస్థితి వైసీపీలో కనిపించేది... అక్కడ కాకా చల్లారింది. కేసులు ఎదురొడ్డి అధికా పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కష్టపడి పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తే పోటీకి అన్ని సర్దుకున్న టైంలో వేరే వ్యక్తి వచ్చి టికెట్ కొట్టేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు నేతలు. ఇది నమ్మద్రోహమని ఆరోపిస్తున్నారు. సైలెంట్గా ఉండిపోతే వీక్ అయిపోతామని గ్రహించి ఆందోళనకు పూనుకుంటున్నారు. ఇలా అసంతృప్తితో రగిలిపోతున్న నియోజకవర్గాల్లో మొదటిది పిఠాపురం నియోజకవర్గం. ఇక్కడ పొత్తుల్లో భాగంగా ఇక్కడ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారు. ఇప్పటి వరకు సీటు తనకే వస్తుందని టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ పనిచేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. మారిన రాజకీయ సమీకరణాలతో ఆ స్థానం పవన్ పోటీ చేస్తున్నారు. పిఠాపురంలో పవన్ పోటీ చేస్తారని మొదటి నుంచి ప్రచారం నడుస్తోంది. మొదట్లో పవన్ పోటీ చేస్తే తాను దగ్గరుండి గెలిపిస్తానంటూ చెప్పుకొచ్చిన వర్మ చివర్లో ప్లేట్ ఫిరాయించారు. తనకే సీటు ఇవ్వాలని తనకి కాకుండా ఎవరు పోటీ చేసినా ఊరుకునేది లేదన్నారు. ఇండిపెండెంట్గానైనా పోటీ చేస్తానంటూ ప్రకటించారు. ప్రతినబూనారు. ఈ మధ్య లోకల్ ఫ్లేవర్ని కూడా తీసుకొచ్చారు వర్మ. లోకల్గా ఉన్న వ్యక్తే ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తారని స్థానికుడికే టికెట్ ఇవ్వాలంటూ తన అనుచరులతో ఫ్లెక్సీలు పెట్టించాడు. ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు పెంచినా పిఠాపురం టికెట్ జనసేనకు ఇచ్చేశారు చంద్రబాబు. దీంతో వర్మ, ఆయన అనుచరుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. టీడీపీ ఫ్లెక్సీలు తగుల బెట్టారు. భవిష్యత్ కార్యచరణపై వర్మ తన అనుచరులతో సమావేశం కానున్నారు. స్వతంత్రంగా పోటీ చేయడమా లేకుంటే వేరే ఆలోచన చేయడమా అనేది తేల్చనున్నారు. 2014లో కూడా ఆయనకు టీడీపీ టికెట్ ఇవ్వలేదు. అప్పుడు కూడా పీవీ విశ్వం అనే నేతలు టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసిన వర్మ 47వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. తర్వాత టీడీపీలో చేరిపోయారు. 2019లో వర్మ టీడీప టికెట్పై పోటీ చేసి ఓడిపోయారు. అక్కడ జనసేన తరపున పోటీ చేసిన శేషుకుమారి ఓట్లు చీల్చడంతో వర్మకు ఓటమి తప్పలేదు. మరో టీడీపీ లీడర్ జవహర్ కూడా ఆగ్రహం మీద ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు టికెట్పై జవహర్ ఆశలు పెట్టుకున్నారు. అయితే సర్వేలో ఆయనకు వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారన్న కారణంతో అక్కడ టికెట్ను ముప్పిడి వెంకటేశ్వరరావుకు కేటాయించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేశానని తనకే టికెట్ కేటాయించాలని పట్టుబడుతున్నారు.